

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

గురువారం | 25 | డిసెంబర్ | 2025 | పేజీలు: 08




## ‘మీ డబ్బు...మీ హక్కు’

### వడ్డీతో సహా పొందవచ్చు

### ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, అక్షిత ప్రతినిధి : పదేళ్లుగా క్లెయిమ్ చేయకుండా ఉండి పోయిన బ్యాంకు డిపాజిట్ల డబ్బులు తిరిగి పొందేందుకు ఆర్బిఐ కల్పించిన అవకాశాన్ని ప్రజలందరికి తెలియజేసి సద్వినియోగ పరుచుకునేలా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో మీ డబ్బు మీ హక్కు శిబిరాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఈ కార్యక్రమానికి ఆర్బిఐ ఏజీఎం లక్ష్మి శ్రావ్యతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ పదేళ్లుగా క్లెయిమ్ చేయకుండా ఉండి పోయిన బ్యాంకు డిపాజిట్లు, బీమా, మ్యూచువల్ ఫండ్, స్టాక్ మార్కెట్ షేర్ తదితర డబ్బులు తిరిగి పొందేందుకు ఆర్బిఐ ..మిగతా 2లో

## ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను

### మిర్యాల ప్రగతికి కృషి


### ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

### మౌళిక సదుపాయాల కల్పన

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : మిర్యాల గూడ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. బుధవారం మున్సిపల్ పారిశుద్ధ్య, తాగు నీటి సరఫరా, విద్యుత్ సిబ్బందికి పిపిఇ కిట్లు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ పారిశుధ్యం, పట్టణ ప్రజల ఆరోగ్యం ..మిగతా 2లో




## పుస్తక విలువ చాటేందుకు

# పుస్తక నడక

### ఎన్టీఆర్ గ్రౌండ్‌లో హైదరాబాద్ బుక్ ఫెయిర్

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

### కె.రామకృష్ణారావు



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : హైదరాబాద్ లోని అందె శ్రీ పుస్తక ప్రదర్శన ప్రాంగణం(ఎన్టీఆర్ గ్రౌండ్) లో జరుగుతున్న హైదరాబాద్ బుక్ ఫెయిర్ ను పురస్కరించుకొని, ఇవ్వాళ పుస్తక నడకను తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ప్రారంభించారు. లోయర్ ట్యాంక్ బండ్ నుండి బుక్ ఫెయిర్ మైదానం వరకు కొనసాగిన ఈ నడకలో ప్రొఫెసర్ కోదండరాం, సీనియర్ సంపాదకులు కె. రామచంద్ర మూర్తి, సుప్రసిద్ధ రచయితలు సుద్దాల అశోక్, బిఎస్ రాములు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ, తెలంగాణ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల ..మిగతా 2లో

## ప్రమాదాలకు చెక్ పెట్టాలి

### రహదారి భద్రత మన భద్రత

### కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ : వచ్చే సంవత్సరం నల్గొండ జిల్లాలో రహదారి ప్రమాదాలను పూర్తిగా తగ్గించేలా అన్ని శాఖలు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ వచ్చే సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు ..మిగతా 2లో

## పారదర్శకంగా భూ భారతి సేవలు

### పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి : కోయిలకొండ మండలంలో బుధవారం తహశీల్దార్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. భూభారతి ద్వారా వచ్చిన దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో నున్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తహసిల్దార్ ను ఆమె అదేశించారు. మీ-సేవ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు సక్రమంగా ఉన్నాయా ..మిగతా 2లో

## పారదర్శకంగా భూ భారతి సేవలు



**మొదటి పేజీ తరువాయి...**

దరఖాస్తుల పరిష్కారం ఆలస్యం కాకుండా జరుగుతున్నదా అనే అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కార్యాలయానికి వచ్చిన రైతులు, విద్యార్థులు, ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులను కార్యాలయాలకు రప్పించవద్దని, అధికారులను అదేశించారు. ముఖ్యంగా ఆదాయం, కుల ధ ృవీకరణ పత్రాలకు సంబంధించిన దరఖాస్తులపై వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించి అర్హులైన వారికి ధ ృవీకరణ పత్రాలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, వేగంగా అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆమె స్పష్టం చేశారు. కార్యాలయాల పనితీరును మరింత మెరుగుపరచి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ తో పాటు మండల తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు చెక్ పెట్టాలి

**మొదటి పేజీ తరువాయి...**

నిర్వహించనున్న రోడ్డు భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలకు అవగాహన కల్పించేందుకు అన్ని శాఖలు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు సంభవించకుండా చూడాలని, అంతేకాకుండా రోడ్డు ప్రమాదాల కారణంగా క్షతగాత్రుల సంఖ్య పెరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. రహదారులు భవనాలు, పోలీస్, పంచాయతీరాజ్ ,ట్రాన్స్పోర్ట్, విద్య ,ఆర్టీసీ, మున్సిపల్ జాతీయ రహదారుల సంస్థ, తదితర శాఖలు వారి పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సరికొత్తగా ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో 2023 లో రహదారులపై 59 బ్లాక్ స్పాట్స్ ఉండగా, 2025 నాటికి 30 తగ్గించడం జరిగిందని, అలాగే గతంలో ప్రతి సంవత్సరం 350 నుండి 400 వరకు రోడ్డు ప్రమాద మరణాలు ఉండేవని, అలాంటిది ఈ సంవత్సరం అన్ని శాఖల సమన్వయంతో 42 మరణాలను తగ్గించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల సహకారంతో 101 మంది

రోడ్డు ప్రమాదాలలో క్షతగాత్రులు కావడం లేదా మరణించకుండా ఆపగలిగినట్లు ఆయన తెలిపారు. వచ్చే సంవత్సరం జిల్లాలో రహదారులపై బ్లాక్ స్పాట్స్ అన్నవే లేకుండా చేసేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేకించి సంక్రాంతిని ద ృష్టిలో ఉంచుకొని హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా ప్రణాళిక రూపొందించాలని, చిట్యాల అండర్ పాస్ ,చిట్యాల లో ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా రహదారులు క్లియర్ గా ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత జాతీయ రహదారుల సంస్థ ఆర్ అండ్ బి అధికారులు, స్థానిక మున్సిపల్ అధికారులపై ఉందని తెలిపారు. ప్రజలకు రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు పెద్ద ఎత్తున మేళాలు నిర్వహించాలని, జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలలో అన్ని శాఖలు భాగస్వామ్యం వహించి విజయవంతం చేయాలని కోరారు. రోడ్డు భద్రతపై కళాజాత, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. జాతీయ రహదారుల సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ట్రాన్స్పోర్ట్, ఆర్ఎం ఆర్టీసీ ఇతర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## పుస్తక విలువ చాటేందుకు పుస్తక నడక

**మొదటి పేజీ తరువాయి...**

సామాజిక కార్యకర్త సజయ, వీక్షణం పత్రికా సంపాదకులు వేణుగోపాల్ లు అతిథులుగా హాజరు కాగా, బుక్ ఫెయిర్ నిర్వహణ కమిటీ అధ్యక్షులు, ప్రముఖ కవి యాకుబ్, ఉపాధ్యక్షులు బాల్ రెడ్డిలతో పాటు పుస్తక అభిమానులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను

**మొదటి పేజీ తరువాయి...**

మున్సిపల్ కార్మికులు, సిబ్బంది చేతిలోనే ఉందని అన్నారు.

మున్సిపల్ కార్మికుల బాధ్యత ఒక సామాజిక బాధ్యత లాంటిదని అన్నారు.

సామాజిక కార్యక్రమాలు చేసుకునే నన్ను నమ్మి ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత నాకు ఉందనీ నా చేతికి అందరి చేతులు కలిపితేనే, సహకారాలు అందిస్తేనే సాధ్యం అవుతుందన్నారు.

మనందరం కలిసి మిర్యాలగూడ పట్టణ అభివ ృద్ధిలో, పారిశుధ్యంలో భాగస్వామ్యులు అవుదామని ఆయన అన్నారు.






కార్మికులుకు ఎలాంటి సమస్యలు ఉన్నా తెలియజేయాలన్నారు. నేను మీకు అండగా ఉంటాను కానీ నాకు కూడా మీరు అందరూ సహకరించాలని ఆయన అన్నారు. అలాగే పట్టణ అభివ ృద్ధిలో బాగంగా, పట్టణంలోని ప్రధాన చెరువు అయిన పందిర్లపల్లి చెరువు చుట్టూ 4 కోట్లతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి పరిసరాలు పచ్చని చెట్లను ఏర్పాటు చేయాలని, మంచి పర్యాటక స్థలంగా తీర్చిదిద్దేందుకు నిర్ణయించామన్నారు.

అలాగే పట్టణంలోని డ్రైనేజ్ వాటర్ అంతా చేరుకునే చిన్న చెరువు తవ్వకానికి, వాటర్ రీసైకిల్ కోసం పలు సంస్థలతో చర్చిస్తున్నామని అన్నారు.

అలాగే పట్టణంలో పెరిగిన ట్రాఫిక్ నియంత్రించేందుకు .. టాకా రోడ్డు, చర్చి రోడ్డు, వెడల్పు చేసేందుకు క ృషి చేస్తున్నామని ఆయన అన్నారు. అలాగే తాళ్ళగడ్డ నుంచి హౌసింగ్ బోర్డ్ వరకు నూతన రోడ్డు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఆయన అన్నారు. గత 50ఏళ్లలో ఎన్నడు లేని విధంగా కార్మికుల ఆరోగ్యం ద ృష్టిలో ఉంచుకుని సబ్బులు, నూనెలు, గ్లవ్స్, యూనిఫాం, రెయిన్ కోట్, బూట్లు, చెప్పులతో కూడుకున్న కిట్ అందజేస్తున్నామని కమిషనర్ జి.శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, ట్రైనీ మున్సిపల్ కమిషనర్లు వినోద్ కుమార్, శ్రీజారెడ్డి, టీపీఎస్ అంజయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేత, ఎఇ నవీన్, టిపిబిఓ వినోద్, ఇతర అధికారులు, కార్మికులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 'మీ డబ్బు...మీ హక్కు'

**మొదటి పేజీ తరువాయి...**



ఖాతాదారులకు అవకాశం కల్పించిందని చెప్పారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సంబంధిత బ్యాంకులను సంప్రదించి కేవైసీ చేయించుకోవడం ద్వారా వడ్డీతో సహా అట్టి క్లైమ్ చేయని డబ్బులను పొందవచ్చు అని చెప్పారు. వనపర్తి జిల్లాలో 1.21 లక్షల క్లైమ్ చేయని ఖాతాలు ఉండగా వాటి విలువ 19 కోట్ల రూపాయలు ఉందని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వ శాఖలకు సంబంధించి 290 క్లైమ్ చేయని ఖాతాలు ఉండగా వాటి విలువ సుమారు రూ.మూడు కోట్ల వరకు ఉందని చెప్పారు. కాబట్టి సంబంధిత శాఖల అధికారులు ఈరోజు లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ లో తమ విభాగాలకు సంబంధించి ఏ బ్యాంకులో ఖాతాలు క్లైమ్ చేయకుండా ఉన్నాయో చూసుకొని వాటిని ఆక్టివేట్ చేసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా ఎవరైనా తాము క్లైమ్ చేయని ఖాతాలు కలిగి ఉన్నట్లయితే ఆర్.బి.ఐ కల్పించిన అవకాశం మేరకు జనవరి వరకు తమ తమ బ్యాంకుల్లో సంప్రదించి క్లైమ్ చేసుకోవచ్చు అని చెప్పారు. బ్యాంకర్లు కూడా ఈ విషయంపై ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి క్లైమ్ చేయని ఖాతాలోని ఆక్టివేట్ చేసుకునే విధంగా తెలియజేయాలన్నారు. ఈ సందరరేగా వివిధ బ్యాంకర్లు కలెక్టర్ సమక్షంలో క్లైమ్ చేయని ఖాతాల సరైన హక్కుదారులకు పత్రాలు అందజేశారు. అనంతరం కలెక్టర్ స్టాల్స్ ను సందర్శించి బ్యాంకర్లకు క్లెయిమ్ చేయని ఖాతాల విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచనలు చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఆశీష్ రంజన్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ క ృషమూర్తి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సి శ్రీనివాస్, డిసిసిబి చీఫ్ మేనేజర్ భూపాల్ రెడ్డి, వనపర్తి లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు పటిష్టమైన రవాణా ఏర్పాట్లు

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, అక్షిత బ్యూరో:** డిసెంబర్ 28 నుండి 31 వరకు ములుగు జిల్లా మేడారం లో నిర్వహించనున్న శ్రీ సమ్మక్క సాలమ్మ జాతర నేపథ్యంలో జిల్లాలో భక్తుల రవాణా సౌకర్యార్థం పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, నల్లబెల్లి మద్ది మేడారం జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ముందస్తు ప్రణాళికతో సమర్ధవంతంగా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. గత మేడారం అనుభవాలను ద ృష్టిలో పెట్టుకొని ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.

అనంతరం మేడారం జాతర సందర్భంగా భక్తుల రాకపోకలకు అనువుగా తాత్కాలిక ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు కోసం క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన చేపట్టారు. లక్ష్మీపురం పరిధిలోని ఎస్ఎన్ఎం క్లబ్ మరియు ఓ సిటీ గ్రౌండ్‌లను సందర్శించి, బస్టాండ్ ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి రాజేందర్, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ సునీత, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఇజ్జగిరి, ఆర్డీఓ సుమా, డిపిఓ కల్పన,జిల్లా ఫైర్ అధికారి రెడ్డి, ఆర్టీసీ డిఎం ధరమ్ సింగ్ కుడా పిఓ అజిత్ రెడ్డి, పోలీస్, రెవెన్యూ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అల్టిట్యూడ్ హైస్కూల్లో అట్టహాసంగా క్రిస్మస్ వేడుకలు



**ఎల్కతుర్తి, డిసెంబర్ 24 అక్షిత ప్రతినిధి:** అల్టిట్యూడ్ హైస్కూల్లో క్రిస్మస్ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది. చిన్నారులు శాంటా క్లాజ్ డ్రెస్సులు ధరించి వేషధారణలతో, ఆటపాటలు, కోలాటం, న ృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. విద్యార్థుల ఉత్సాహభరితమైన డాన్స్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పుష్కారి కార్తీక్ రావు మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ యొక్క గొప్పతనం, ఈ పండుగను ఎందుకు జరుపుకుంటామనే అంశాలను వివరించారు. యేసు క్రీస్తు దేవుని కుమారుడిగా ప్రపంచానికి ప్రేమ, శాంతి, క్షమ మరియు త్యాగం అనే విలువలను బోధించారని తెలిపారు. యేసు దేవుని విశిష్టత మానవాళికి దారి చూపే వెలుగుగా నిలిచిందని, ఆయన బోధనలు నేటి సమాజానికి ఎంతో ప్రాసంగికమని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, హెడ్మాస్టర్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ప్రీ%--%ప్రైమరీ ఇంచార్జ్ అంబాల లావణ్యతో పాటు సరిత, రమ్య, భవాని, దివ్య, రచన, మౌనిక తదితర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**ఏసుప్రభు మేరీమాత దేవదూతల వేషధారణలో కనువిందు చేసిన చిన్నారులు**

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కరెస్పాండంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య**







**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరం స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఆనంద ఉత్సవాలతో నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పశువులపాక సెట్టింగ్ ఏర్పాటు చేసి ఏసుప్రభు రాకను దేవదూతలు తెలియజేసే సన్నివేశాలను చిన్నారులు ప్రదర్శించారు. ఏసుప్రభు మేరీ మాత వేషధారణలో క్రీస్తు జనన వేడుకను సంబరంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పాఠశాల విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు క ృష□ చైతన్య మాట్లాడుతూ యేసు ప్రభు జనన వేడుక లోకానికి పర్వదినం అని తెలిపారు. యేసు ప్రభు అందించిన బోధనలు కరుణా శాంతి సమాధానం అందరూ అలవర్చుకోవాలన్న సందేశాన్ని మనకు తెలియజేశారని తెలిపారు. తమ పాఠశాలలో అన్ని పర్వదినాల వేడుకలను నిర్వహించడం ద్వారా అన్ని మత ధర్మాల సాంప్రదాయాలు విద్యార్థులకు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ రామచంద్రారెడ్డికి బీసీ జేఏసీ శుభాకాంక్షలు

**95 ఏళ్ల వయస్సులో సర్పంచ్‌గా ఎన్నికై చరిత్ర సృష్టించిన రామచంద్రారెడ్డి**

**అనుభవం నిబద్ధతకు ప్రజలు ఇచ్చిన గౌరవమే ఈ విజయం**

**వయస్సు అడ్డంకి కాదు ప్రజాసేవే రామచంద్రారెడ్డి విజయం**

**జిల్లా బీసీ జేఏసీ నాయకులు భద్రబోయిన సైదులు**



**నాగారం అక్షిత న్యూస్ :** నాగారం మండల నూతన సర్పంచ్ గా ఎన్నికైన గుంటకండ్ల రామచంద్రారెడ్డిని బుధవారం సూర్యాపేట జిల్లా బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు భద్రబోయిన సైదులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఈ భేటీ గ్రామ రాజకీయాల్లో ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా సాగుతున్న గ్రామ పాలనలో అనుభవానికి, నిబద్ధతకు ప్రజలు ఇచ్చిన గౌరవమే రామచంద్రారెడ్డి విజయం అని తెలిపారు. దేశ రాజకీయ చరిత్రలోనే అరుదైన ఘటనగా 95 ఏళ్ల వయసులో సర్పంచ్ గా ఎన్నికైన వ్యక్తిగా రామచంద్రారెడ్డి గెలిచారని ప్రశంసించారు. వయస్సు ఒక అడ్డంకి కాదని, ప్రజలపై ఉన్న ప్రేమ, గ్రామ అభివ ృద్ధి పై ఉన్న తపన ఉంటే ఏ దశలోనైనా సేవ చేయవచ్చని ఆయన జీవితం చాటుతోందని తెలిపారు. తన పుట్టిన గ్రామం నాగారం అభివ ృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న రామచంద్రారెడ్డి సేవాభావం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. గ్రామపంచాయతీ పరిపాలనలో అనుభవజ్ఞులైన నాయకత్వం అవసరమన్న ఈ సమయంలో, ప్రజల నమ్మకంతో బాధ్యతలు స్వీకరించిన రామచంద్రారెడ్డి గ్రామంలో మౌలిక వసతుల అభివ ృద్ధి, సంక్షేమ పథకాల సమర్థ అమలు, బలహీన వర్గాల సంక్షేమంపై ప్రత్యేక ద ృష్టి సారిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కార మార్గాలు చూపే పాలనకు ఆయన నాంది పలుకుతారని నూతన సర్పంచ్ ని అభినందిస్తూ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ జిల్లా నాయకులు బైరోజు మదనాచారి, కక్కిరేణి నాగేంద్రబాబు, ముత్యం నాగేంద్రబాబు, కిరణ్ కుమార్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి సింగరేణి జిఎం కార్యాలయంలో సింగరేణి దినోత్సవం

**జెండాను ఎగరవేసిన జిఎం చింతల శ్రీనివాస్**




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సింగరేణి దినోత్సవం 23-12- 2005 ను పురస్కరించుకొని ఉదయం సింగరేణి జిఎం ఆఫీస్ ప్రాంగణంలో జెండాను ఎగరవేశారు జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్. సాయంత్రం సింగరేణి వేడుకలను పి వి ఎన్ ఆర్ సెంటనరీ కాలనీ సత్తుపల్లిలో సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డైరెక్టర్ (పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు ఆయన సతీమణి విజయలక్ష్మి, జనరల్ మేనేజర్ సత్తుపల్లి చింతల శ్రీనివాస్, సేవా ప్రెసిడెంట్ చింతల లక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ వేడుకల సందర్భంగా సింగరేణి ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులందరికీ సింగరేణి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సత్తుపల్లి ఏరియాలో ఎన్నుకోబడిన ఉత్తమ అధికారులుగా బోనగిరి నరేష్ డిప్యూటీ సూపరింటెండెంట్ సర్వే ఆఫీసర్ జేవిఆర్‌ఓసి, వల్లమల్ల బాబు అడిషనల్ మేనేజర్ కిష్టారం ఓసి , ఉత్తమ ఎన్సీడబ్ల్యూఏ ఉద్యోగులుగా తన్నీరు సత్యనారాయణ ఈపి పిట్టర్ కం మెకానిక్ దేవరపు ప్రసాద్ జనరల్ అసిస్టెంట్, కంచ శ్రీనివాస్ ఈపి ఆపరేటర్ జేవిఆర్‌ఓసి వీరిని ఈ కార్యక్రమంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా లేడీస్ క్లబ్ సభ్యులకు, కాలనీ ఉద్యోగుల గ ృహిణులకు మరియు ఉద్యోగుల పిల్లలకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు మరియు కల్చరల్ ప్రోగ్రాంలో పాల్గొన్న వారందరికీ మెమెంటోలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సత్తుపల్లి చింతల శ్రీనివాస్, ఎస్ ఓ టు జిఎం బొల్లం శ్రీనివాస్, జేవిఆర్‌ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్ వి ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ ఏఎల్ఎస్వి సునీల్ వర్మ, ఏరియా ఇంజనీర్ కె. సోమశేఖర రావు, ఏజీఎం (పీఇఆర్) జి.వి. మోహన్ రావు, ప్రెసిడెంట్ సీఎం ఓ ఏ ఐ కొత్తగూడెం ఏరియా ఎంవి నరసింహారావు, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సుధాకర్,ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాఖ్, ఎస్ఓఎం జెవిఆర్‌ఓసి బి.వెంకటేశ్వరరావు మరియు ఎస్ఓఎం కిష్టారం ఓసి ఎం.బి. రామక ృష□, ఇతర అధికారులు కార్మిక సంఘాల నాయకులు వెలేారే ఆఫీసర్లు దారా కావ్య మరియు కె. శ్రీనివాస్ మరియు సింగరేణి కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సోదర, సోదరీమణులకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ దయ శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి ఆచరణీయమని సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేందుకు దారి చూపుతాయని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో క్రైస్తవుల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంచుతాయని సామాజిక బాధ్యతను గుర్తు చేస్తాయని క్రైస్తవ సోదరులు నిర్వహించే సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ పర్వదినం సందర్భంగా ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని రాష్ట్ర ప్రజలందరికీ శాంతి సుఖసంతోషాలు కలగాలని క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందోత్సవాల మధ్య క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఇందిరానగర్ మాజీ సర్పంచ్ కడారి రమ ప్రసాద్ బీజేపీలో చేరిక

**బండి సంజయ్ సమక్షంలో పార్టీలోకి ఆహ్వానం**



**ఎల్కతుర్తి డిసెంబర్ 24 అక్షిత ప్రతినిధి:** ఎల్కతుర్తి మండలం ఇందిరానగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కడారి ప్రసాద్ బీజేపీలో చేరారు బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో కేంద్ర హెూమ్ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కడారి ప్రసాద్‌కు పార్టీ కండువా కప్పి అధికారికంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా కడారి ప్రసాద్ మాట్లాడుతూ దేశాభివృద్ధి రాష్ట్ర ప్రగతి లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు గ్రామస్థాయిలో ప్రజలకు జవాబుదారీ పాలన అందిస్తున్న బీజేపీ విధానాలు తనను ప్రభావితం చేశాయని పేర్కొన్నారు ఇందిరానగర్ గ్రామ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ అడుగుజాడల్లో నడుస్తూ పనిచేస్తానని కడారి ప్రసాద్ హామీ ఇచ్చారు గ్రామంలో పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దడంతో పాటు యువతను మహిళలను పార్టీలో చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహిస్తానని వెల్లడించారు ఈ కార్యక్రమంలో మాట్లాడిన బండి సంజయ్ గారు కడారి ప్రసాద్ లాంటి అనుభవజ్ఞులు బీజేపీలో చేరడం పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని అన్నారు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు బీజేపీని బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త కృషి కీలకమని పేర్కొన్నారు మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ ఇందిరానగర్ గ్రామంలో బీజేపీకి ప్రజాబలం మరింత పెరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ రానున్న రోజుల్లో ఎల్కతుర్తి మండలంలో బీజేపీ జెండాను ఎగరవేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కృష□రెడ్డి మరియు కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిని పల్లి ప్రవీణ్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మద్ది మేడారం జాతర ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష

**జిల్లా కలెక్టర్**

**వరంగల్, అక్షిత బ్యూరో:** నల్లబెల్లి మండలంలోని మద్ది మేడారంలో జనవరి 28, 29, 30 తేదీల్లో జరగనున్న జాతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్య శారద బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్రంగా సమీక్షించారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాతరను సజావుగా నిర్వహించేందుకు అధికారులకు తగిన సూచనలు చేశారు.

ఈ సందర్భంగా రోడ్ల అభివృద్ధి, లైటింగ్ ఏర్పాటు, ఆలయ పరిసరాల కలరింగ్ పనులు,





అత్యవసర సేవల కోసం మెడికల్ క్యాంపుల ఏర్పాటు, భక్తులకు అవసరమైన త్రాగునీటి వసతులు, వాహన రద్దీని నియంత్రించేందుకు పార్కింగ్ స్థలాల కేటాయింపు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో విస్తృతంగా చర్చించారు.

అలాగే మద్ది మేడారం ప్రధాన పూజారి దురిశెట్టి నాగరాజు గారితో మాట్లాడి జాతర నిర్వహణకు కావలసిన అవసరాలను తెలుసుకున్నారు.

గత జాతర నిర్వహణ చేసిన ఏర్పాటును పరిశీలించి, ఈ జాతరకు చేసే ఏర్పాట్ల నివేదికలు సమర్పించాలని నల్లబెల్లి తహసిల్దార్ ను ఆదేశించారు.

అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన జాతర నిర్వహణ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఇజ్జగిరి, నాగరాజుపల్లి సర్పంచ్ ఎరుకలి లలిత, నల్లబెల్లి ఎమ్మార్వో ముప్పు కృష□, ఎంపీడీవో శుభం నివాస్, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసేంతవరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటం ఆగదు

**ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు**
**మునగాల మండల ఇన్చార్జి ఎర్ర వీరస్వామి మాదిగ**

**ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో**

**మూడవ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు**



**అక్షిత న్యూస్ మునగాల** మునగాల మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావుల, మహనీయుల విగ్రహాలవద్ద,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష□ మాదిగ పిలుపుమేరకు మునగాల మండల కేంద్రంలోని,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో మూడవ రోజు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ రాష్ట్రనాయకులు మునగాల మండల ఇన్చార్జ్ ఎర్ర వీరస్వామి మాదిగ, ముఖ్య అతిథిగా హాజరై దీక్షలు ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ,కోదాడ పట్టణం గాంధీనగర్ నివాసి మాదిగ బిడ్డ కర్ల రాజేష్ మృతికి ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసి అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు, హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష□ మాదిగ చేస్తున్న పోరాట ఫలితంగా రాజేష్ మృతికి కారుకులైన కోదాడ రూరల్ సీఐను సస్పెండ్ చేసినప్పటికీ ఈ మృతికి పూర్తి కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా సూర్యాపేట ఎస్పీ ఆఫీసుకు అటాచ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ స్థానిక కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి, మరియు చిలుకూరు ఎస్సై రెడ్డి కావడం వలన అతన్ని కాపాడుకుంటున్నారని, ఎమ్మార్పీఎస్ భావిస్తుందన్నారు, దీక్ష కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజుమాదిగ,ఎం.ఎస్.పి.మండలఅధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు గంటా సోమన్న మాదిగ, మునగలేటి వెంకటేశ్వర్లు మాదిగ, రాయల సతీష్, పనస లక్ష్మయ్య, జాంబయ్య, గద్దల వీరబాబు, వెంకన్న, రాజు, శ్రీను, వెంకటేశ్వర్లు, తదితరులు దీక్షల్లో కూర్చున్నారు.

## యేసు బోధనలు విద్యార్థులకు స్ఫూర్తి దాయకం

**విశ్వశాంతిలో క్రీస్తు జన్మదిన వేడుకలు**





**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** యేసు క్రీస్తు బోధనలుహావిద్యార్థుల చదువు, ప్రవర్తన, జీవిత లక్ష్యాలను తీర్చిదిద్దడంలోసహాయపడతాయని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు.

బుధవారం విశ్వశాంతి లో ముందస్తు క్రిస్టమస్ వేడుకలు జరిగాయి. క్రీస్తు ఖ్యాతిని గుర్తు చేసే గీతాలకు నృత్యాలు చేశారు. కేకు కట్ చేసి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఈ బోధనలు అలవర్చుకుంటే విద్యార్థులు స్నేహితులతో, ఉపాధ్యాయులతో సౌహార్ధంగా ఉండడం నేర్చుకుంటారు. ప్రేమ, దయ, సేవాభావం, క్షమ గుణం వలన కోపం, ద్వేషం తగ్గి మంచి మనసు కలుగుతుందన్నారు. విద్యార్థులు అహంకారం లేకుండా వినయం, సహాయం చేయడం , ఆత్మవిశ్వాసం , ధైర్యం, సహనం, క్రమశిక్షణ, ఇతరులను గౌరవించడం అలవర్చుకోవాలని సూచించారు. మంచి జీవన మార్గం, మంచి ఆలోచనలు అలవరచుకున్నవారు మంచి పౌరులుగా ఎదుగుతారని అన్నారు.యేసు బోధనలు విద్యార్థుల్లోమంచి వ్యక్తిత్వం, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసంపెంచి, వారిని విజయవంతమైన, మానవత్వం గల వ్యక్తులుగా తయారు చేస్తాయని పేర్కొన్నారు.

యేసు క్రీస్తు ప్రపంచానికి ప్రేమ, శాంతి, క్షమ అనే గొప్ప విలువలను బోధించారు. "ప్రేమించండి %--% సేవ చేయండి %--% క్షమించండి" అన్నది ఆయన జీవిత సందేశం అన్నారు.యేసు బోధించిన ప్రేమ వల్ల మనం ఇతరులను గౌరవించడం నేర్చుకుంటాం. క్షమ వల్ల కోపం, ద్వేషం దూరమవుతాయి. నిజాయితీ వల్ల మన జీవితం వెలుగొందుతుందన్నారు. క్రిస్మస్ ట్రీ, కేక్, స్టార్ ప్రాధాన్యతలను వివరించారు.

# విజయవంతంగా ముగిసిన సాంస్కృతిక ఉత్సవం

**గీతంలో ఆర్ట్ స్కేప్-25 పేరిట మూడు రోజుల వేడుకలు**

**ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు**



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.:** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని లలిత,ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో నృత్యం,సంగీతం,దృశ్య కళలను వేడుకగా జరుపుకునే మూడు రోజుల సాంస్కృతిక ఉత్సవం'ఆర్ట్ స్కేప్-25'ను విజయవంతంగా నిర్వహించారు. జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ తరు, లలిత, ప్రదర్శన కళల విభాగాధిపతి డాక్టర్ లలిత సింధూరిల సమక్షంలో ఈ ఉత్సవాన్ని గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు ప్రారంభించారు.మొదటి రోజు విద్వాన్ డి.శ్రీనివాస్ 'డివైన్ స్ట్రింగ్స్'పేరిట నిర్వహించిన వీణా కచేరీ మంత్రముగ్ధులను చేసి, శుభారంభాన్ని అందించింది. ముత్తుస్వామి దీక్షితార్ స్వరపరిచిన'మహాగణపతిం' కీర్తనతో ప్రారంభమై,ఒక శుభప్రదమైన,ఉత్తేజకరమైన వాతావరణాన్ని నెలకొల్పింది.దీని తరువాత త్యాగరాజ ప్రసిద్ధ కీర్తనలైన 'బ్రోవభారమా', 'నగుమోము'లను ఆలపించారు. ఇవి ప్రేక్షకులను



ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కచేరీకి వయోలిన్ పై దినకర్,మృదంగంపై రామకృష్ణ,ఘటంపై చంద్రకాంత్ సహకారం అందించి,ఈ ప్రదర్శనకు మరింత వన్నె తెచ్చారు.రెండవ రోజు,విద్వాన్ ఆనందు మురళి కర్ణాటక గాత్ర కచేరీతో ప్రారంభమైంది.ఆయన గంభీర నటరాగంలో డాక్టర్ ఎం.బాలమురళీకృష్ణ స్వరపరిచిన పదవర్ణంతో కచేరీని ప్రారంభించారు.వివిధ వాగ్గేయకారుల కూర్పులను ప్రదర్శిస్తూ,ఆయన శైలీపరమైన బహుముఖ ప్రజ్ఞను,సంగీత గాంభీర్యాన్ని ప్రదర్శించారు.సదాబహార్'హరివరాసనం'తో ముగిసి,శాశ్వత ముద్ర వేసింది. మృదంగంపై విద్వాన్ టి.పి.బాలసుబ్రహ్మణ్యన్, వయోలిన్ పై విద్వాన్ కౌండిన్య ఆయనకు సహకరించారు.దీని తరువాత,విద్వాన్ అంజు అరవింద్ అందించిన మనోహరమైన భరతనాట్య ప్రదర్శన జరిగింది.ఆమె ప్రధాన అంశంగా'నవరసమోహన'ను,ఆ తరువాత'శ్రీరామచంద్ర కృపాలు' భజనను ప్రదర్శించారు.ఆమె భావప్రకటనతో కూడిన అభినయం,లయబద్ధమైన నైపుణ్యం ఎంతగానో ప్రశంసలందుకున్నాయి.ఈ ప్రదర్శన పూర్వి రాగంలో తిల్లనాతో ముగిసి,ప్రేక్షకుల కరతాళ ధ్వనులు అందుకుంది.

చివరి రోజు,దరా సోదరీమణులు- విద్వాన్ హరిణి, విద్వాన్ మృదురవళి అందించిన హృద్యమైన నేపథ్య గాత్ర ప్రదర్శనతో ప్రారంభమైంది.వారి ప్రదర్శన స్పష్టత,సౌందర్యాత్మక ఆకర్షణతో విభిన్న సంగీత ప్రక్రియలను ఆవిష్కరించింది. వారితో పాటు తబలాపై విద్వత్ సాయి కిరణ్,వేణువు-కీబోర్డుపై విద్వత్ సాయి రాఘవ సహకారం అందించారు.విద్వత్ పి.బి.వైష్ణవి ఉత్సాహభరితమైన కూచిపూడి కచేరీతో ఆర్ట్ స్కేప్-25 ముగిసింది.ఆమె తిరుప్పావైని ప్రార్థనా రచనగా ప్రారంభించి, తరంగం ప్రధాన అంశంగా వ్యక్తీకరణతో కథ చెప్పడం ప్రేక్షకులను ఆకర్షించింది.కళాత్మక నైపుణ్యం,ఉత్సాహభరితమైన వేడుకగా ఆర్ట్ స్కేప్-25 నిలిచింది. విద్యార్థులలో సాంస్కృతిక వారసత్వం,సృజనాత్మక వ్యక్తీకరణను ప్రోత్సహించడంలో గీతం యొక్క నిబద్ధతను చాటిచెప్పింది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా చేసి గృహప్రవేశం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**యాదగిరిగుట్ట /అక్షిత న్యూస్:** ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని దాతార్ పల్లి, రాళ్ల జనగాం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి నిర్మాణ పనులు మొదలుపెట్టి ఎన్ని రోజులు అవుతుందని అడిగి తెలుసుకున్నారు. మేస్త్రీ మేస్త్రిని ఎంత రేటుకు మాట్లాడుకున్నారని, ఇటుక, సిమెంటు తదితర అవసరమైన మెటీరియల్ ను షాపులో ఎంత రేటు కి కొనుగోలు చేశారని, నిర్మాణ పనులకు అవసరమైన మెటీరియల్ ను షాపుల యాజమాన్యులు తక్కువ ధరకు ఇచ్చేందుకు ఒక ధర నిశ్చయించినందున నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోమన్నారు. ఇప్పటి వరకు పూర్తి అయినా వరకు బిల్లులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు.మిగిలిన పనులు కూడా త్వరగా పూర్తి చేస్తే బిల్లు పడుతుందని , తదుపరి గృహప్రవేశం కూడా త్వరగా చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎంపిజే ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ

**దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్**




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) కార్యాలయంలో పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్ హాజరై దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఎంపీజే ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు చేయడం చాలా పుణ్య కార్యక్రమం అని పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఎంపీజే సంస్థ చాలా మంచి కార్యక్రమలు చేయడం సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని కోరినారు. మరియు మైనారిటీ గురుకుల పాఠశాల పాఠశాల మరియు కళాశాలలో 2026-27 సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల గురించి మరియు ఇక్కడ అందించే వసతుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసీం కోశాధికారి హకీం వైస్ ప్రెసిడెంట్ రజాబ్అలీ సెక్రటరీ సతీష్ సంస్థ సభ్యులు రఫీ గఫర్ హుస్సేన్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## 23.02 ఎకరాల ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాన్ని తక్షణమే అప్పగించాల్సిందే

**ఎంపీజే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్ డిమాండ్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా గత ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం అర్హులైన ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23.02 ఎకరాల (రెండు కుంటలు) భూమిని ఎలాంటి నిర్లక్ష్యం కాలయాపన లేకుండా తక్షణమే జర్నలిస్టులకు అప్పగించాలని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎంపీజే జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం నగరానికి విచ్చేసిన అబ్దుల్ మజీద్ షోయబ్‌ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ %--% హెచ్ -2843) జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి నేతృత్వంలో జర్నలిస్టు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా ఖమ్మం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాల సమస్యను వినతి పత్రం ద్వారా ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ అంశంపై స్పందించిన అబ్దుల్ మజీద్ షోయబ్ మాట్లాడుతూ స్టేట్ పాలసీ పేరుతోనూ సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ కావాలనే కాలయాపన చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. అర్హులైన జర్నలిస్టులకు న్యాయంగా రావాల్సిన ఇళ్ల స్థలాల అప్పగింత జరిగే వరకు ఎంపీజే జర్నలిస్టుల పోరాటానికి పరోక్ష ఉద్యమ రూపంలో సంపూర్ణ మద్దతు అందిస్తుందని స్పష్టం చేశారు.అనంతరం టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్- 2843) జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ

సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ సంవత్సరాల తరబడి ఇళ్ల స్థలాలను జాప్యం చేయడం శోచనీయమని తీవ్రంగా విమర్శించారు. ఇళ్ల స్థలాల విషయంలో జరుగుతున్న నిర్లక్ష్యం కారణంగా జర్నలిస్టులు వారి కుటుంబాలు తీవ్ర మానసిక, ఆర్థిక వేదనకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. దీనిపై స్పందించిన ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్ జర్నలిస్టుల డిమాండ్ పూర్తిగా న్యాయమైనదని ఇళ్ల స్థలాల మంజూరుకు ఎంపీజే సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని మరోసారి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్ నాయకులు కప్పల మధు ఎంపీజే రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాసిమ్ జిల్లా కార్యదర్శి రజబ్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



## సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులుగా ఉపేందర్ రెడ్డి



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** ప్రభుత్వ విప్ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశానుసారం ఆత్మకూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా మండలంలోని సర్వేపల్లి గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి నీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సమావేశమై ఫోరమ్ అధ్యక్షులుగా సర్వపల్లి సర్పంచ్ ఉపేందర్ రెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ సందరరేగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాను సారం పనిచేస్తూ రాబోయే కాలంలో సర్పంచ్ ల సమస్యల సాధనకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అన్ని గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....

## కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయిల పొంగు వీరయ్య మృతి బాధాకరం

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరప్రసాద్ రెడ్డి**



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోయిల పొంగు వీరయ్య మృతి బాధాకరమని వారి కుటుంబానికి అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి అన్నారు బుధవారం వారి మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ వీరయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందేందుకు ఎంతో కృషి చేశారని పార్టీకి అన్ని విధాలుగా అండదండలు అందించారని అన్నారు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గుడిబండ గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ఉప సర్పంచ్ ఇర్ల నరసింహారెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షులు రఫీ , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంతాపం తెలియచేసినారు

## రైతులకు యూరియా సులువు

**బుకింగ్ యాప్‌తో యూరియా**

**కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** ఎరువుల బుకింగ్ యాప్ (యూరియా) ద్వారా కొనుగోలు విధానం, పంపిణీని కోయిల్ కొండ మండలంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. బుధవారం కోయిల్ కొండ

మండల కేంద్రంలోని అగ్రో రైతు సేవా కేంద్రంలో యూరియా పంపిణీ విధానం గురించి డీలర్ల, రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.యూరియా బుకింగ్ ను కలెక్టర్ స్వయం గా పరిశీలించి రైతులకు యాప్ వినియోగాన్ని గురించి అవగాహన కలిగించారు. జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ మాట్లాడుతూ రైతులు వారి మొబైల్ నంబర్ మార్పు చేసుకోవాలని, అనుకున్న రైతులు వారి క్లస్టర్ కి సంబందించిన వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర మార్చుకోగలరని ఆయన తెలిపారు సమావేశం లో తహశీల్దార్,ఎంపిడిఓ,వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళికతో చైన్ స్నాచింగ్

**ఒంటరి మహిళలే టార్గెట్**

**కేసు చేదించిన వనపర్తి పోలీసులు**

**వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు వెల్లడి**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** పక్కా ప్రణాళికతో పకడ్బందీగా ఒంటరిగా నడుచుకుంటూ వెళుతున్న మహిళలను టార్గెట్ చేస్తూ చైన్ స్నాచింగ్ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకొని రిమాండ్ కు తరలించారు. బుధవారం వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వనపర్తి జిల్లా పరిధిలోని అమరచింత మండలం నాగల కడుమూరు గ్రామానికి చెందిన గట్టు వెంకటేష్, బండమీది రాజేష్, కురువ రాములు, డ్యాం వెంకటేష్, వెంకటేష్ బండమీది రాజేష్ అనే వ్యక్తులు ఒక ముఠా గ్యాంగ్ గా ఏర్పడి ఈనెల 17న వనపర్తి జిల్లా కేంద్రంలో సంచరిస్తూ జిల్లా సమీపంలోని లక్ష్మీ నరసింహ కాలనీలో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలో ఉన్న విలువైన బంగారు చైన్ ను బండమీది రాజేష్, కురువ రాములు అనే ఇద్దరు నిందితులు బైక్పై వచ్చి మెడలో బంగారు గొలుసు అపహరించుకొని పారిపోయారని బాధితులు ఈ విషయంపై వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని డిఎస్పి తెలిపారు. ఈ దొంగతనంతో పాటు గతంలో కూడా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల్లో ఈ నిందితులపై నాలుగు చైన్ స్నాచింగ్ కేసులు నమోదు అయినట్లు డిఎస్పి వివరించారు. మంగళవారం వనపర్తి జిల్లా పరిధిలోని నాగవరం గ్రామం సమీపంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా నేరస్తులు బైక్పై వచ్చారని ఆపడానికి పోలీసులు ప్రయత్నిస్తే పారిపోయే ప్రయత్నం చేయడంతో అనుమానం వచ్చిన పోలీసులు వెంటనే పట్టుకొని విచారించగా చైన్ స్నాచింగ్ దొంగతనం కేసులో పాల్గొన్న మరో ఇద్దరు నిందితుల పేర్లు తెలిపినట్లు డిఎస్పి వివరించారు. ఈ కేసుల్లో దాదాపు విలువైన ఆభరణాలు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 40 లక్షల రూపాయల విలువ గల 10 గ్రాముల బంగారం, రెండు పల్సర్ ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో తో పాటు రెండు విలువైన కార్లు ఎస్, ప్రెస్సో కార్ తోపాటు మహేంద్ర ఎక్స్ యు వి కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మధ్యకాలంలో చైన్ స్నాచింగ్ దొంగతనాలకు పాల్పడుతున్నారని ప్రజలు తగిన జాగ్రత్తతో ఒంటరిగా బయటకు వెళ్లినప్పుడు జాగ్రత్తలు పాటించాలని డిఎస్పీ వివరించారు. ఈ చైన్ స్నాచింగ్ దొంగలను అరెస్ట్ చేయడంలో వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి తో పాటు ఎస్సై ట్రైనింగ్ ఎస్సై వేణుగోపాల్, వనపర్తి రూరల్ పోలీస్ కానిస్టేబుల్ నవీన్ కుమార్ గౌడ్, రాంగోపాల్ వర్మ, ఆంజనేయులు, రఫిక్, ప్రవీణ్ లను జిల్లా జిల్లా ఎస్పీ సునీత రెడ్డి అభినందిస్తూ రివార్డును అందజేసింది. దొంగతనాలపై పోలీసులు ఎప్పటికప్పుడు ఉక్కు పాదం మోపుతున్నారని ఇక్కడ కూడా ప్రజలు భయభ్రాంతులకు గురి కావాల్సిన అవసరం లేదని చైన్ స్నాచింగ్ దొంగతనాలతో పాటు ఇతర అనేక నేరాలపై పోలీసులు ఎప్పటికప్పుడు కట్టిన చర్యలతో పాటు గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పి వివరించారు. నిందితులను న్యాయమూర్తి ముందు హాజరు పరచగా న్యాయమూర్తి ఆదేశాల మేరకు జైలుకు తరలించారు.

## జై భీమ్ మహిళా జిల్లా నియోజకవర్గ కమిటీల నియామకం

**సమాజాన్ని చైతన్యవంతం చేసే శక్తి కళాకారులదే**

**జిల్లా మహిళా అధ్యక్షురాలు పులిగిల్ల మహేశ్వరి**

**తుంగతుర్తి నియోజకవర్గ కమిటీ అధ్యక్షురాలు వడ్డేపెల్లి సైదమ్మ**

**గుర్తింపు కార్డులు ప్రభుత్వ పథకాల సాధన ప్రధాన లక్ష్యం**

**జై భీమ్ ఆలోచనతో కళాకారుల ఆత్మగౌరవ పోరాటం**

**జై భీమ్ కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిప్పలపెల్లి మల్లేష్**



**నాగారం అక్షిత న్యూస్:** జై భీమ్ కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మహిళా జిల్లా కమిటీతో పాటు తుంగతుర్తి నియోజకవర్గ కమిటీలను బుధవారం ఘనంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందరరేగా రాష్ట్ర అధ్యక్షులు చిప్పలపెల్లి మల్లేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కళాకారుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే జై భీమ్ కళాకారుల సంక్షేమ సంఘం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సమాజాన్ని చైతన్యవంతం చేసే శక్తి కళాకారులదే అని అలాంటి కళాకారులు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారుల హక్కులు, సంక్షేమం కోసం పోరాటం చేయడానికి ఈ సంఘం ఏర్పడిందని తెలిపారు. ముఖ్యంగా మహిళా కళాకారులకు నాయకత్వ అవకాశాలు కల్పించడమే ఈ కమిటీల ఏర్పాటు వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశమని అన్నారు. మహిళ జిల్లా కమిటీ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షురాలుగా పులిగిల్ల మహేశ్వరి, ఉపాధ్యక్షురాలుగా కొమరి నాగమ్మ, చెవిటి సైదమ్మ, ప్రధాన కార్యదర్శిలుగా గుడిపాటి రేణుక, అందే రమాదేవి, కోశాధికారిగా మేడిద సృజన, కార్యదర్శిగా బూడిద మంజుల, ప్రచార కార్యదర్శిగా పేరాల గాయత్రి, సహాయ కార్యదర్శిగా దాసరి శైలజలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఇది మహిళా సాధికారిత దిశగా తీసుకున్న కీలక నిర□యమని పేర్కొన్నారు. అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గ కమిటీ ఎన్నికల్లో అధ్యక్షురాలుగా వడ్డేపెల్లి సైదమ్మ, ఉపాధ్యక్షురాలుగా బచ్చలకూరి నాగమ్మ, ప్రధాన కార్యదర్శిగా గుడిపాటి మైబ, కోశాధికారిగా పెరమళ్ళ మనీషా, సహాయ కార్యదర్శిగా బోనాసి ఎల్లమ్మ, ప్రచార కార్యదర్శిగా వంగూరి శోభ, కార్యదర్శిగా గుడిపాటి ఉపేంద్రను ఎన్నుకోగా కార్యవర్గ సభ్యురాలుగా బాల్య రేణుకను ఎంపిక చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కళాకారుల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాలు, గుర్తింపు కార్డులు, ప్రభుత్వ సహాయ పథకాలను సాధించే దిశగా సంఘం ఉద్యమాత్మకంగా ముందుకు సాగుతుందని తెలిపారు. జై భీమ్ ఆలోచన స్ఫూర్తితో సమానత్వం, ఆత్మగౌరవం, హక్కుల సాధనే మా మార్గం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిపాటి కోటేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మచ్చ నర్సయ్య, రాష్ట్ర కోశాధికారి కందుకూరి రవి, రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరి నరేష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొమ్ము సోమయ్య లతో పాటు కార్యవర్గ సభ్యులు అందె మహేష్, అందె సంపతి, అనిల్, వడ్లకొండ సోమన్న, పత్తేపురం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన మానవ వనరులతో రాష్ట్ర అభివృద్ధి

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**మంచి ఆహారం, మెరుగైన విద్య ప్రతి విద్యార్థికి అందించాలి**

**గురుకులాలను జిల్లా అధికారులు రెగ్యులర్ గా తనిఖీలు చేయాలి**

**ఇందిరా గిరి జల వికాసం క్రింద ప్రతిపాదనలు తయారు చేయాలి**

**ఎఫ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు**






**ఖమ్మం/అక్షిత బ్యూరో :** నాణ్యమైన మానవ వనరులతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆర్థిక ఇంధన ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్య, సంక్షేమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరం నాటికి మధిర నియోజకవర్గ పరిధిలో చేపట్టిన 3 మోడల్ పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో తీసుకుని రావాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలలను అభివృద్ధి చేయడంలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే మరొక పాఠశాలను వెంటనే ఎంపిక చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఆంగ్లం మ్యాథ్స్ సైన్స్ సబ్జెక్టు లలో అత్యున్నతమైన బోధన చేసే టీచర్లను గుర్తించి వారి ద్వారా ఆన్ లైన్ పద్ధతిలో 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు.జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు వచ్చే విద్యాసంవత్సరం నాటికి అందుబాటు లోకి తీసుకుని రావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.జనవరి 15 లోపు ఇంటర్ విద్యా సంస్థల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని జిల్లాలో నూతనంగా మంజూరైన 5 జూనియర్ కళాశాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గురుకులాలకు సంబంధించి డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు ప్రభుత్వం రెగ్యులర్ గా విడుదల చేస్తుందని పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని అన్నారు. గురుకులాలో ఉన్న పిల్లలను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నెలకు ఒకసారి విజిట్ చేసి విద్యార్థులకు హెల్త్ కార్డు తయారు చేయాలని అన్నారు. పిల్లలు కొంచెం అనారోగ్యం బారిన పడిన వెంటనే అవసరమైన చికిత్స అందించాలని ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. గురుకులాల సందర్శన సందర్భంగా జిల్లా అధికారులు బోధన పద్ధతులు నాణ్యమైన ఆహారం రన్నింగ్ వాటర్ పరిసరాల పరిశుభ్రత పిల్లల ఆరోగ్యం అక్కడ అవసరమైన సౌకర్యాల కల్పనకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి రిపోర్ట్ అందించాలని అన్నారు. భవిష్యత్తు లో సంక్షేమ హాస్టల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని అక్కడ ఏమైనా తప్పుడు రిపోర్టులు అందించినట్లు తెలిస్తే పరిశీలించిన జిల్లా అధికారులపై కూడా చర్యలు తీసుకుంటానని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఆన్ లైన్ పద్ధతిలో స్పెషల్ క్లాస్ తీసుకునేలా ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. గురుకులాలను వీలైనంత వరకు సొంత భవనాలలో నడపాలని అవసరమైన చోట నూతన హస్టల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం మంచి నైపుణ్యాలు, నాణ్యమైన సౌకర్యాలు ఆరోగ్యం విద్య చిన్నతనం నుండి అందిస్తే మన రాష్ట్రానికి మంచి సంపద సృష్టించే మానవ వనరులు తయారు అవుతారని అన్నారు.ప్రైవేట్ పాఠశాలలను రెన్యువల్ చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనలను చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలించాలని నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి రెన్యువల్ చేసిన విద్యాశాఖ అధికారిపై చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం హెచ్చరించారు. ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి హాస్టల్స్ కు ప్రతి 3 నెలలకు ఒకసారి బిల్స్ చెల్లించడం జరుగుతుందని దీనికి సంబంధించి అవసరమైన డాక్యుమెంటేషన్ ఎప్పటి కప్పుడు సిద్ధం చేయాలని అన్నారు. ఇందిరా గిరి జల వికాసం క్రింద పోడు పట్టాలు పొందిన లబ్ధిదారులకు సోలార్ పంపు సెట్ డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని, ప్రభుత్వ కార్యాలయాల పైన తప్పనిసరిగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు పథకాలు చివరి లబ్ధిదారుల వరకు చేరుకునేలా అధికారులు పని చేయాలని అన్నారు. ప్రజా సంక్షేమమే అజెండాగా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేందుకు విద్యుత్, వ్యవసాయం విద్య వైద్యం ఇతర రంగాలలో చేపట్టే పనులు అమలులో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అసెంబ్లీలోనే సభ్యులకు ఎఫ్ఆర్ ఎస్ అమలు చేస్తుందని అదే విధంగా జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులకు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు జవాబుదారీతనంతో పని చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యా సంక్షేమ కార్యక్రమాల అమలుపై డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో లక్షా 73 వేల మంది పిల్లలు చదువుతున్నారని ఎఫ్ ఆర్ఎస్ ద్వారా టీచర్ల విద్యార్థుల హాజరు నమోదులో ఖమ్మం రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉందని అన్నారు.యూఐడిసి లో పాఠశాలల వివరాలు అప్ డేట్ చేయడంలో ఖమ్మం జిల్లా 100 శాతం పని చేస్తుందని అన్నారు. డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా కేటాయించిన 7.18 కోట్ల నుంచి నాగులవంచ మహాదేవపురం బరిగండ్ల పాడు 3 పాఠశాలల అభివృద్ధి కొరకు చర్యలు చేపట్టామని అన్నారు.ఫోనెటిక్స్ ద్వారా రీడింగ్ స్కిల్స్ విద్యార్థులలో పెంచేందుకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం చేపట్టామని దీనివల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు.ఇంటర్మీడియట్ విద్యా సంస్థలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం 2 కోట్ల 96 లక్షల మంజూరు చేసిందని, వీటిని మార్చి 2026 లోపు పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ఏటీసీ నిర్మాణం పూర్తి చేసుకున్నామని మధిర సత్తుపల్లి ఏటిసి మంజూరు కావడం జరిగిందని పాలేరు వైరా నియోజకవర్గాలకు సంబంధించిన ఏటీసి కేంద్రంకు ప్రభుత్వ పరిపాలన అనుమతులు రావాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. గురుకులాలు ప్రభుత్వ విద్యాలయాలను తనిఖీ నిర్వహిస్తూ ఆహార నాణ్యత పరిసరాల పరిశుభ్రత మొదలగు అంశాలను పరిశీలించి ప్రతి వారం రివ్యూ చేసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో సంక్షేమ శాఖ ద్వారా నిరుద్యోగ యువతకు అందిస్తున్న ఫౌండేషన్ కోర్సు వల్ల అనేకమంది ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ పి శ్రీనివాస రెడ్డి మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య ఐటిడిఏ పిఓ బి. రాహుల్ కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతికి ప్రేమకు క్రిస్మస్ ప్రతీక

**ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం**

**పటాన్‌చెరు నియోజకవర్గ వ్యాప్తంగా 350 చర్చిలకు క్రిస్మస్ కేకులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** ఏసుక్రీస్తు బోధనలు సదా ఆచరణీయమని శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని బుధవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో.. నియోజకవర్గ పరిధిలోని 350 చర్చిలకు సొంత నిధులతో కేకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా క్రిస్మస్ పర్వదినం పరిష్కరించుకొని నియోజకవర్గ పరిధిలోని ప్రతి చర్చికి కేకును పంపించి శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.శాంతికి,ప్రేమకు క్రిస్మస్ పండుగ ప్రతీక అని అన్నారు. సొంత నిధులతో నూతన చర్చిల నిర్మాణాలకు సంపూర[illegible] సహకారం అందించడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో క్రిస్టియన్లకు తగు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటేష్, పాస్టర్లు అబ్రహం,భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో క్రియేటివ్ డిజిటల్స్ ప్రారంభోత్సవం..పాల్గొన్న ప్రముఖులు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** బుధవారం రోజు మియాపూర్ డివిజన్ పరిధిలో సినీ టౌన్ థియేటర్ రోడ్ లో హరిక్రిష్ణ, రవి కుమార్ గౌడ్ ల ఆధ్వర్యంలో నూతన క్రియేటివ్ డిజిటల్స్ షాప్ ని, వారి ఆహ్వానం మేరకు మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ లయన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్,ఓం ప్రకాష్ గౌడ్, వీరేందర్ గౌడ్, మోహన్ ముదిరాజ్, మహేందర్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్,మన్నేపల్లి సాంబశివ రావు, కృష్ణ పటేల్, నాగేశ్వర్ గౌడ్, తాండ్ర రాంచందర్ గౌడ్, తిరుపతి, సత్తిరెడ్డి, మన్నే విజయ్ ముదిరాజ్, నరేందర్, హరిక్రిష్ణ, రవి కుమార్ గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, కమలాకర్ రెడ్డి, పెదబాబు, శ్రీకాంత్, అభిజిత్, ప్రసాద్, శేఖర్ నాయుడు, నాని, మూర్తి, రామాంజనేయులు, రాము, పవన్ రెడ్డి, తదితరులు పాల్గొని హరి కృష్ణ, రవి కుమార్ గౌడ్ ల కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మట్టా దంపతులు

**సత్తుపల్లి ,అక్షిత న్యూస్:** ఏసుక్రీస్తు బోధనలు యావత్ ప్రపంచంలోని మానవాళికి ఆచరణ యోగ్యమైనవని ఆయన చూపిన బాటలో ప్రేమ దయ కరుణ తో ప్రతి ఒక్కరూ నడుచుకోవడంలోనే ఆరోగ్యకరమైన శాంతియుతమైన జీవితం ఉంటుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



దయానంద్ దంపతులు తెలియజేశారు. డిసెంబర్ 25 క్రీస్తు జన్మదిన సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పిల్లాపాపలతో కుటుంబ సభ్యులందరూ సంతోషంగా క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని కోరారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్**



**వరంగల్, అక్షిత బ్యూరో:** రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.

బుధవారం జిల్లా కలెక్టరేట్ లో ఆర్ అండ్ బి, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా, పోలీస్, రవాణా, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్టీసీ, ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రత కమిటీ సమావేశం (డిస్ట్రిక్ రోడ్ సేఫ్టీ కమిటీ– డి ఆర్ ఎస్ సి ) నిర్వహించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి , ఆర్ అండ్ బి అధికారి రాజేందర్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శోభన్ బాబు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి ఇజ్జగిరి,నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో "క్రియేటివ్ డిజిటల్స్" ఫ్లెక్స్ స్టూడియో ప్రారంభం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన "క్రియేటివ్ డిజిటల్స్" ఫ్లెక్స్ స్టుడియోను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కలిసి ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో స్టుడియో నిర్వాహకులు రవి కుమార్ గౌడ్, హరి కృష్ణ లకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే ఇలాంటి డిజిటల్ ఫ్లెక్స్ స్టుడియోలు స్థానిక ఉపాధి అవకాశాలను పెంపొందించడమే కాకుండా ప్రాంత అభివృద్ధికి తోడ్పడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్ గౌడ్, మన్నేపల్లి సాంబశివ రావు, ఓం ప్రకాష్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, బందారు మోహన్ ముదిరాజ్, రాచమల్ల కృష్ణ పటేల్, రామచందర్ గౌడ్, కావూరి ప్రసాద్, కట్ల శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, మహేందర్, పల్లె మురళి, ఆసిఫ్, రవీందర్ రెడ్డి, శిరీష సత్తూర్, సునీల్, గిరి, పట్వారి శశిధర్, తిరుపతి, సత్య రెడ్డి, కృష్ణ గౌడ్, నరేందర్, బాలకృష్ణ, గిరి బాబు, రవీందర్ ముదిరాజ్, మన్నే విజయ్ ముదిరాజ్, శివ, మస్తాన్ రెడ్డి, గురువులు, వంశీ, రత్నాచారి, వినోద్, గోపీ, వాసు, నాని తదితరులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదేవిధంగా, మియాపూర్ జనప్రియలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి గౌరవనీయులైన శ్రీ సురేష్ స్వామి మరియు వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు యలమంచి ఉదయ్ కిరణ్ హాజరై స్వామివారి దివ్య ఆశీర్వాదాలు పొందారు. భక్తజనుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తి శ్రద్ధలతో సాగిన ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశీ, రత్నాచారి, వినోద్, కామినేని వాసు, గోపీ తదితరులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను అధిగమించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కానారేన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల అంశంపై ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్రేగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది ఆయిల్ ఫామ్ సాగుకు సంబంధించి ప్రభుత్వం నుంచి 3500 ఎకరాల విస్తీర□ం లక్ష్యం నిర్దేశించబడిందని చెప్పారు. కానీ సంబంధిత శాఖల అధికారులు సరైన విధంగా దృష్టి సారించకపోవడం కారణంగా లక్ష్యాలను చేరుకోలేకపోతున్నట్లు



చెప్పారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి 5 ఎకరాల పైబడి భూమి కలిగి ఉండి బోరు సదుపాయం ఉండి, ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కలిగి ఉన్న రైతులను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. సదరు రైతులను గుర్తించి వారి జాబితాను ఉద్యాన శాఖకు అప్పగించాలని ఆదేశించారు. రాబోయే వారం రోజుల్లో ఈ ప్రక్రియను వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిచేయాలని ఆదేశించారు. వరి కన్నా ఆయిల్ పామ్ సాగు చేయడం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వారికి తెలియజేసి అవగాహన కల్పించాలని ఆదేశించారు. తద్వారా రైతులు ఆ పంటకు వెళ్లడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ప్రియునిక్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్న ఫ్యాక్టరీ పనులు ఎందుకు ముందుకు సాగడం లేదని సదరు కంపెనీ అధికారులను కలెక్టర్ నిలాదీశారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయకపోతే రైతుల్లో సాగు చేసేందుకు భరోసా ఏ విధంగా కనిపించగలమని ప్రశ్నించారు. త్వరితగతిన ఫ్యాక్టరీ నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా కంపెనీ యాజమాన్యానికి తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా రైతులు రబీ సీజన్లో దొడ్డు రకం ధాన్యం వేయకుండా సన్న రకం ధాన్యానికి బోనస్ సదుపాయం ఉందని తెలియజేసి సన్న రకం వరి ధాన్యాన్ని సాగు చేసే విధంగా సూచనలు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. వ్యవసాయ శాఖ ఏడి దామోదర్, విద్యాశాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి, ఎంఏవోలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేద్దాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**





**వరంగల్, అక్షిత బ్యూరో:** పోలీస్ అధికారులు సమన్వయంతో పని చేసి మేడారం సమ్మక్క – సారలమ్మ జాతర ను విజయవంతం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులకు సూచించారు.

జనవరి చివరి వారంలో ప్రారంభమయ్యే మేడారం సమ్మక్క – సారలమ్మ జాతర వరంగల్ పోలీస్ కమిషనర్కు ట్రాఫిక్ బందోబస్త్ బాధ్యతలు అప్పగించడంతో, వరంగల్ సీపీ కమిషనరేట్ కు చెందిన డిసిపి, అదనపు డిసిపి ఏసీపీ లతో హన్మకొండ జిల్లా కేంద్రం నుండి జాతర జరిగే ప్రదేశం జరిగే ప్రధాన రోడ్డు మార్గాన్ని సీపీ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ మార్గం లో వాహన పార్కింగ్, హోల్డింగ్, ట్రాఫిక్ సమస్య లు తలెత్తే ప్రదేశాల్లో ఏర్పాటు బందోబస్త్ సీపీ క్షేత్ర స్థాయిలో సమీక్షా జరిపారు. అనంతరం సీపీ గట్టమ్మ గుట్ట వద్ద ఆర్టీసీ బస్సు లు, ప్రైవేట్ వాహనాల పార్కింగ్ ప్రదేశాలతో పాటు,జాతర ప్రదేశాన్ని చేరుకునే మార్గాలు, అలాగే ట్రాఫిక్ సమస్య తలెత్తినప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలపై సీపీ సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్న సీపీ**

ఈ రోజు ఉదయం మేడారం కు చేరుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ సమ్మక్క –సారలమ్మ లను దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు.

సీపీ వెంట ములుగు ఎస్పీ సుధీర్ కేకన్, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, ములుగు ఓ. ఎస్. డి శివం ఉపాధ్యాయ, అదనపు డిసిపి ప్రభాకర్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, సత్యనారాయణ, సతీష్ బాబు, ములుగు డి. ఎస్పీ రవీందర్ తో ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# టెక్నాలజీతో పోలీసింగ్‌కు బలం

**మెగా రివార్డు మేళాలో జిల్లా సిబ్బందికి పురస్కారాలు**



**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :** పోలీస్ శాఖలో టెక్నాలజీ వినియోగాన్ని మరింత బలోపేతం చేస్తూ, సమర్థవంతమైన సేవలందిస్తున్న సిబ్బందిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో హైదరాబాద్ లకిడికాపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మెగా రివార్డు మేళా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీపీ (టెక్నికల్ సర్వీసెస్) వి.వి.శ్రీనివాస రావు ఐపీఎస్ చేతులమీదుగా నారాయణపేట జిల్లా పోలీస్ విభాగానికి చెందిన టెక్నికల్ సిబ్బందికి రివార్డులు అందజేయడం జరిగింది.

నారాయణపేట జిల్లాలో ఐటీ సెల్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తూ సీసీటీఎన్ఎస్,ఆన్‌లైన్ డేటా అప్డేషన్లలో విశేష ప్రతిభ కనబరిచిన ఐటీ కోర్ టీమ్ కోఆర్డినేటర్ చేస్తున్నారని ఎం. శ్రీనివాసులు, సభ్యులు ఎం.మహేష్,అలాగే టెక్ టీమ్ సభ్యులు నీలయ్య గౌడ్ మాగనూర్ పోలీస్ స్టేషన్, వినయ్ కుమార్, ధన్వాడ పోలీస్ స్టేషన్ లకు చెందిన కానిస్టేబుల్ లను ఈ సందర్రేగా ప్రత్యేక రివార్డులు అందజేశారు.

సీసీటీఎన్ఎస్ ఆన్‌లైన్ వ్యవస్థలో డేటా ఖచ్చితత్వం, వేగవంతమైన అప్డేషన్, సాంకేతిక సమస్యల పరిష్కారంలో వీరి పనితీరు అత్యంత ప్రశంసనీయం కావడంతో ఈ గుర్తింపు లభించిందని అధికారులు పేర్కొన్నారు.డిజిటల్ పోలీసింగ్ దిశగా నారాయణపేట జిల్లా పోలీస్ విభాగం చూపిస్తున్న కృషి ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తోందని,టెక్నాలజీని సమర్థంగా వినియోగించినప్పుడు ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని ఈ రివార్డులు స్పష్టంగా చాటిచెబుతున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

ఈ సందర్రేగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ రివార్డు పొందిన సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందిస్తూ, ఇలాంటి కృషి నిరంతరం కొనసాగించాలని ఆకాంక్షించారు.అలాగే ఇలాంటి గుర్తింపులు సిబ్బందిలో ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా,పోలీస్ శాఖ ఆధునీకరణకు మరింత ఊతమిస్తాయని తెలిపారు.